క్లుప్తంగా

కార్తీకమాస పూజలు ప్రారంభం


కాలువలో, గట్టున కార్తీక దీపాలు వెలిగిస్తున్న మహిళలు

పాలకొల్లు సెంట్రల్: పంచారామక్షేత్రం శ్రీ క్షీరా రామలింగేశ్వరస్వామి ఆలయంలో మంగళ వారం కార్తీకమాసం పూజలు ప్రారంభ మయ్యాయి. వేకువజాము నుంచి మహిళలు కాలువస్నానాలు ఆచరించి కాలవలో కార్తీక దీపాలు వదిలి ఆలయానికి వచ్చి క్షీరారామలిం గేశ్వరస్వామి, జనార్ధనస్వామి, లక్ష్మీపార్వతి అమ్మవార్లను దర్శించుకున్నారు.

పెనుమంట్రలో..

పెనుమంట్ర: కార్తీకమాసోత్సవాలను పురస్క రించుకుని మంగళవారం మండలంలోని వివిధ శివక్షేత్రాలలో ఈశ్వరునికి రుద్రాభిషే కాలు, ప్రత్యేక పూజలు, అమ్మవార్లకు కుం కుమ పూజలు ఘనంగా నిర్వహించారు. జుత్తిగ, మల్లిపూడిలో ప్రత్యేక పూజలు చేశారు.

ఏరియా ఆస్పత్రి సందర్శన

పాలకొల్లు అర్బన్: ఏరియా ఆసుపత్రికి వచ్చే పేద రోగులకు వైద్య సేవలందించడంలో ప్రభుత్వ వైద్యులు పూర్తిగా సహకరించాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) కోరారు. మంగ ళవారం ఉదయం ఏరియా ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ప్రసూతి వార్డు, ఆపరేషన్ థియేటర్, సాధారణ రోగుల వార్డు, ఆరోగ్యశ్రీ, ఓపీ కౌంటర్ పరిశీలించారు. ప్రభుత్వ వైద్యులు అందిస్తున్న సేవలను సూప రింటెండెంట్ డా. ప్రభాకరరావు, నర్సింగ్‌సూ పరింటెండెంట్ విజయకుమారిలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఆసుపత్రి అభి వృద్ధి కమిటీ సభ్యులు చెన్ను విజయ్, చినిమిల్లి గణపతిరావు, ధనాల శ్రీనివాస్, కెల్లా దుర్గా రావు తదితరులు ఉన్నారు.

లివర్ క్యాన్సర్ బాధితురాలికి సాయం

పాలకొల్లు సెంట్రల్: పట్టణంలోని వరిదనం రోడ్డులో ఉన్న వైష్ణవి స్కూల్ విద్యార్థులు బాలల దినోత్సవం సందర్భంగా 9 ఏళ్ల బాలి కకు ఆర్థిక సహాయం అందజేశారు. మంగ ళవారం స్కూల్ ఆవరణలో బాలల దినోత్సవ కార్యక్రమంలో ఆచంట మండలానికి చెందిన లివర్ క్యాన్సర్‌తో బాధపడుతున్న చిన్నారి శీలం దివ్యకు రూ. 1,28,779లు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో బీవీ రమణ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

తూర్పుతాళ్లులో మహాయజ్ఞం

నరసాపురం రూరల్: మండలంలోని తూర్పు తాళ్లుగ్రామంలో మంగళవారం శ్రీ విష్ణుపంచా యతన మహాయజ్ఞ కార్యక్రమాలు అత్యంత వైభవంగా ప్రారంభైంది. గ్రామంలోని దొరయ్య ఇంటి ఆవరణలో నిర్వహించిన కార్య క్రమంలో ఆగమ పండితులు అరవల్లి జగ న్నాథా చార్యులు నేతృత్వంలో గణపతిహో మం, రుద్రాభిషేకం, గణపతి హోమంలను ఘనంగా నిర్వహించారు. ఆరవెల్లి రాజబాబు, కోట్ల సుధాకర్, పెమ్మరాజు సూర్య వెంకట సుబ్బారావు పాల్గొన్నారు.

ఆర్‌బీకే తనిఖీ

నరసాపురం రూరల్: మండలంలోని సరిపల్లి గ్రామంలోని రైతు భరోసా కేంద్రాన్ని ఆర్డీఓ అచ్యుత అంబరీష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది వివరాలు, రికార్డులను పరిశీలిం చారు. ధాన్యం కొనుగోలు చేసేందుకు చేపట్టిన చర్యలు గురించి ఆరా తీశారు. ఆర్డీఓ వెంట వ్యవసాయశాఖ ఏడీ ఈదా అనిలకుమారి, ఏఓ రాజశేఖర్ ఉన్నారు.

పెనుమంట్రలో

పెనుమంట్ర: సార్వా ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు అంతా సిద్ధం కావాలని నరసా పురం ఆర్డీఓ ఎంఎ అంబరీష్ రెవెన్యూ, వ్యవసాయశాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన ఆలమూరు రైతు భరోసా కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్ఐ అప్పారావు, వీఆర్వో శ్రీనివాస్, ఏఈఓ సత్యనారాయణ పాల్గొన్నారు.

జనంతోనే జగన్ పొత్తు

చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు


నరసాపురం: టేలర్‌పేట సచివాలయం వద్ద మాట్లాడుతున్న ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం: ప్రజలకు అన్నిరకాలుగా మంచి చేస్తూ సంక్షేమ, అభివృద్ధి పాలన అందిస్తున్న ముఖ్యమం త్రి జగన్‌మోహన్‌రెడ్డిని ఎదుర్కొనేందుకు ప్రతి పక్షాలు అన్నీ ఏకమవుతున్నాయని ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. ప్రజ లపై నమ్మకమున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి జనంతోనే పొత్తు పెట్టుకుని ముందుకెళుతు న్నారని వివరించారు. మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని పట్టణంలోని 10,11,12,13 వార్డులకు సంబంధించి టేలర్‌పేట సచివాలయం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముదునూరి మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో మహిళలు, వృద్ధులు, రైతులు, విద్యార్థులు ఇలా అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు పెద్ద ఎత్తున అమలు కావాలంటే మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్య మంత్రిగా మనకు కావాలని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామిలు పూర్తిగా అమలు చేసిన ఘనత వైఎస్సార్ సీపీకే దక్కుతుందని చెప్పారు. సచి వాలయ వ్యవస్థ ద్వారా పరిపాలనను మన ప్రాం తానికి తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. వలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రతీ ఇంటికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్‌జ గన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని చెప్పారు. కార్యక్ర మంలో మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు బూసరపు జయ, కౌన్సిలర్లు చిట్టూరి కృష్ణ, కేసరి గంగరాజు, సఖి నేటిపల్లి సురేష్, ద్వారా గంగాభవానీ, సిర్రా కాం తమ్మ , పతివాడ పద్మ పాల్గొన్నారు.

ప్రజల చెంతకే ప్రభుత్వ పథకాలు

యలమంచిలి: లంచాలకు, సిఫారసులకు తావులే కుండా గత నాలుగున్నరేళ్లలో ప్రజల చెంతకే ప్రభుత్వ పథకాలను అందిస్తున్న ఘనత ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎంపీపీ రావూరి వెంకటరమణ బుజ్జి అన్నారు. మేడపాడు గ్రామంలోని సచివాలయం వద్ద మంగ ళవారం జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. జగనన్న పాలనలో రాష్ట్రంలో ఉన్న ప్రతి కుటుంబానికి న్యాయం జరిగిందన్నారు. ముందుగా మేడపాడు గ్రామంలో ఈ నాలుగున్నరే ళ్లలో ప్రత్యక్ష నగదు బదలీలో 25 పథకాల ద్వారా రూ.16.44 కోట్లు, పరోక్ష నగదు బదలీలో మరొక 8 పథకాల ద్వారా రూ.7.37 కోట్లు, గ్రామాభివృద్ధికి రూ.4.70 కోట్లు వెరసి మొత్తం రూ28.50 కోట్లు ఖర్చు చేసినట్లు వివరిస్తూ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన బోర్డులను నాయకులు ప్రారంభిం చారు. చివరగా మేడపాడు సెంటర్లో పార్టీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీ నర్ పాత్తూరి బుచ్చిరాజు పార్టీ గ్రామ కమిటి అధ్య క్షుడు, సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ గుర్రాల వెంక ట్రావు ఎంపీటీసీ సభ్యురాలు డేగల సూర్యప్రభ నాయకులు గంధం సత్యకీర్తి, అడబాల రామ్మోహ నరావు, కుక్కల సుబ్బారావు, కుక్కల ఆంజ నేయులు, కుక్కల సూరయ్య, వర్ధనపు వెంకటేశ్వర రావు, ఉండ్రాజవరపు ఆంజనేయులు, కుక్కల బాలచంద్రన్, కుక్కల సూరిబాబు, కుసుమే సోని, గాది వరదయ్య, బోనం బులివెంకన్న, ఉచ్చుల స్టాలిన్, నిమ్మకాయల రామకృష్ణ, తోట రామకృష్ణ, లంక చిరంజీవి, బుంగా జయరాజు పాల్గొన్నారు.


పాలకొల్లు అర్బన్: యాళ్లవానిగరువు సచివాలయం వద్ద అభివృద్ధి పథకాల ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)

పెనుమంట్రలో...

పెనుమంట్ర: రాష్ట్రాన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్ర మాలలో నెంబర్ 1గా తీర్చిదిద్దిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని పెనుమంట్ర ఎంపీపీ కర్రి వెంకట నారాయణరెడ్డి అన్నారు. మం గళవారం పెనుమంట్ర-1 సచివాలయ పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా హైస్కూల్ సెంటర్‌లో వైఎస్సార్‌సీపీ జెండాను గ్రామ కమిటీ అధ్యక్షులు తేతలి సుధీర్ రెడ్డి, ఆవిష్కరించారు. అనంతరం గ్రామ పం చాయితీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ తాడిప ర్తి ప్రియాంక సంక్షేమ, అభివృద్ధి పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించిన సభలో ఎంపీపీ కర్రి వెంక టనారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లా డుతూ పెనుమంట్ర -1 సచివాలయ పరిధిలో ఎన్నడూ లేనివిధంగా రూ. 38 కోట్లు, 20లక్షల, 67,237ల ఖర్చుతో వివిధ అభివృద్ధి సంక్షేమ కార్య క్రమాలు నాలుగున్నరేళ్ల కాలంలో నిర్వహించా మన్నారు. కార్యక్రమంలో పెనుగొండ ఏఎంసీ చైర్‌పర్సన్ వెలగల వెంకటరమణ, ఎంపీటీసీ సభ్యులు గండి రామారావు, చింతపల్లి మంగాదేవి, ఉపసర్పంచ్ భూపతిరాజు శ్రీనివాసరాజు, మండల పార్టీ అధ్యక్షుడు గూడూరి దేవేంద్రుడు, గరువు గ్రామ సర్పంచ్ ముదునూరి నాగరాజు, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కొవ్వూరిచిన్నా రెడ్డి, నాయకులు కొవ్వూరి నాగమోహన్‌రెడ్డి, తాడి పర్తి ప్రసన్నకుమార్, పాల్గొన్నారు.

పాలకొల్లులో..

పాలకొల్లు అర్బన్: పేదలకు సంక్షేమ పథకాలు అందా లంటే మరోక సారి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కావాలని ప్రతి ఒక్కరూ కోరుకో వాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. పాలకొల్లు రూరల్ 1 యాళ్లవానిగరువు గ్రామ సచివాలయ ఆవర ణలో మంగళవారం నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన పాలకొల్లు రూరల్-1 సచివా లయంలో ప్రత్యక్ష నగదు బదిలీకింద రూ.11,82,59,831, పరోక్షంగా రూ.17,08,42,713 ల సూచించే అభివృద్ధి, సంక్షేమ ఫ్లెక్సీని సచివాలయ ఆవరణలో గుడాల గోపి ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో ఎంపీపీ చిట్టూరి కనకలక్ష్మి, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, ప్రత్యేకాధికారి కె మాణిక్య వైభ వతి, పంచాయతీ కార్యదర్శి ముచ్చర్ల నాగేశ్వరరావు (చిన్నా), పార్టీ మండల కన్వీనర్ విప్పర్తి ప్రభాకర రావు, మండల సచివాలయ కన్వీనర్ పార్శి వెంకటర త్నం, వైసీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నక్కా ఇర్కి యారాజు, జేసీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఖండవల్లి వాసు పాల్గొన్నారు.

పోడూరులో..

పోడూరు: రాష్ట్రానికి మంచి భవిష్యత్ ఉండాలంటే సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమం త్రిని చేయాలని ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్ పిలుపునిచ్చారు. కవిటం సచివాలయం-1 పరిధిలో మంగళవారం గ్రామసర్పంచ్ చుట్టుగుళ్ల పూర్ణిమ అధ్యక్షతన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సచివా లయం వద్ద ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, సర్పంచ్ పూర్ణిమ, సొసైటీ చైర్మన్ కర్రి శ్రీనివాసరెడ్డి తదితరులు వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ పడాల వెంకట సత్యనారాయణరెడ్డి, జిల్లా ఎస్సీ, ఎస్టీ మాని టరింగ్ కమిటీ సభ్యుడు సత్తి మురళీకృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ పోతంశెట్టి సూర్యనారాయణరెడ్డి, ఏపీ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుమూడి రామచంద్రరావు, గ్రామకమిటీ అధ్య క్షుడు అంబళ్ల భాస్కరరావు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే పేదలకు సంక్షేమం

పెనుగొండ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డితోనే పేదలకు పూర్తి స్థాయిలో పార దర్శకంగా సంక్షేమం అందుతుందని వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దంపనబోయిన బాబూరావు అన్నారు. మంగళవారం దొంగ రావి పాలెంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ప్రజలకు అందిం చిన సంక్షేమాన్ని వివరించి, సంక్షేమ డిజిటల్ బోర్డును అవిష్కరించారు. అనంతరం వైఎ స్సార్ సీపీ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్ర మంలో సర్పంచ్ కోన రామలింగేశ్వరరావు, ఏఎంసీ డైరక్టరు జుత్తిగ బాలయ్య, గ్రామ అధ్య క్షుడు పెచ్చెట్టి జేమ్స్, మండల కన్వీనర్లు నల్లిమి ల్లి బాబిరెడ్డి, సాకా సుబ్రహ్మణ్యం, పలివెల శ్రీను, కాసాని శ్రీను, జిల్లా నాయకుడు పోడూ రి రామయ్య, మండల ఉపాధ్యక్షుడు పులిదిండి వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు కాసాని శ్రీను, బొక్కా దాసు, బందారు ప్రసాద్, గుత్తుల ప్రసాదరావు, అగ్నికుల క్షత్రి సంఘ అధ్యక్షుడు అర్జునరావులు పాల్గొన్నారు.


యలమంచిలి: మేడపాడులో మాట్లాడుతున్న ఎంపీపీ రావూరి వెంకటరమణ


పెనుగొండ: దొంగరావి పాలెంలో సంక్షేమ డిజిటల్ బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు


పెనుమంట్ర: హైస్కూల్ సెంటర్‌లో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేస్తున్న నాయకులు

జగనన్న ప్రగతిపథం పోస్టర్ల ఆవిష్కరణ

నరసాపురం: వైఎస్సార్ సీపీ పటిష్టలో పార్టీ ఐటీ విభాగం పని తీరు కీలకమని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. ఈ నెల 18న వైఎ స్సార్ సీపీ రాష్ట్ర ఐటీ వింగ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రగతిపథం కార్యక్రమం పోస్టర్‌ను మంగళవారం ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు తన నివాసం వద్ద విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరో 4నెలల్లో ఎన్నికలు రాబో తున్న తరుణంలో ఐటీ విభాగం మరింత చురుగ్గా వ్యవహరించాలని కోరారు. కార్యక్రమంలో ఐటీ విభాగం ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల ఇన్‌చార్జ్ నవరపు కిషోర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడాల కిషోర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి రామకృష్ణ, ఏలూరి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే ప్రగతి పథంలో రాష్ట్రం

పెనుగొండ: రాష్ట్రంలో ఎన్నడూ జరగని అభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోజ రిగిందని, జగనన్నతోనే ప్రగతి పథంలో రాష్ట్రం పయనిస్తుందని మాజీమ ంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. ఈ నెల 18న వైఎస్సార్ సీపీ ఐటీ వింగ్ ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహంచే ప్రగతి పథం కార్యక్రమం పోస్టర్‌ను మంగళవారం తూర్పుపాలెంలో ఆవిష్కరించారు. సంక్షేమ పథ కాలు, అభివృద్ధిలోనూ సీఎం జగన్ దేశానికి దిక్సూ చిగా నిలిచారన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల జోనల్ ఇన్‌చార్జి నవరపు కిషోర్, జిల్లా ఐటీవింగ్ అధ్యక్షుడు బుడితి సుమన్, ఏఎంసీ చైర్మన్ వెలగల వెంకట రమణ, పెనుగొండ వైస్ ఎంపీపీ తోలేటి శ్రీను, విద్యావస తుల కార్పొరేషన్ డైరెక్టరు కొవ్వూరి వేణుమాధవ రెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి మేడపాటి సాయి చంద్రమౌళీశ్వర రెడ్డి, యువజన విభాగం కన్వీనర్ కీర్తి తాతాజీ, జిల్లా కార్యదర్శి కాకిలేటి బాపిరాజు పాల్గొన్నారు.


నరసాపురం: ప్రగతి పథం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు


పెనుగొండ: తూర్పుపాలెంలో జగనన్న ప్రగతి పథం పోస్టర్ ఆవిష్కరిస్తున్న మాజీమంత్రి శ్రీరంగనాథరాజు

మాజీ మంత్రి రంగనాథరాజుకు కృతజ్ఞతలు


సిద్ధాంతం అరుంధతీపేటలో రహదారి నిర్మాణానికి కృతజ్ఞతలు తెలుపుతున్న కాలనీ వాసులు

పెనుగొండ: ముప్పఏళ్లకు పైగా రహదారి నిర్మాణం కోసం ప్రతీ ప్రజా పతినిధికి విన్నవించుకున్నా కరుణించలేదని, మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు చొరవతో సమ స్యకు పరిష్కారం లభించిందంటూ సిద్ధాంతం అరుంధతీ పేటకు చెందిన సంఘనాయకులు, గ్రామ పెద్దలు మంగళ వారం తూర్పుపాలెంలో కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం లో వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు దామోదర్, సోషల్ మీడియా కన్వీనరు కంకిపాటి డేవిడ్, కూడిపూడి రామకృష్ణ పాల్గొన్నారు. అలాగే సంక్రాంతి పండుగనాటికి ఆచంట నటరాజ్ వెనుక్ కాలనీలో రహదారుల నిర్మాణాలు పూర్తి చేస్తా మనిశ్రీరంగనాథరాజు తెలిపారు. మంగళవారం తూర్పుపా లెంలో కాలనీ మహిళలు మాజీ మంత్రి శ్రీరంగనాథరాజును కలసి సమస్యలు విన్నవించుకున్నారు. కార్యక్రమంలో పోడూరు జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు, ఆచంట మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్ పాల్గొన్నారు. 20 ఏళ్లుగా మురుగు సమస్యతో పడుతున్న ఇబ్బందులు తొలగించి రూ.11 లక్షల మండల పరిషత్ నిధు లతో డ్రెయినేజీ నిర్మాణాన్ని పూర్తి చేయించిన మాజీమంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజుకు ములపర్రు పితానివారి పాలెం వాసులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పితాని బ్రదర్స్, గుత్తుల రాంబాబు, కుడిపూడి సుబ్రహ్మణ్యం, తిక్కి రెడ్డి పవన్‌కుమార్ పాల్గొన్నారు.

77 మందికి కళ్లజోళ్ల అందజేత

యలమంచిలి: అడవిపాలెం గ్రామంలో గత నెల 3న నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో 145 మం దికి కళ్ల పరీక్షలు చేశారు. వీరిలో 77 మం దికి కళ్లజోళ్లు అవసరమవుతా యని గుర్తించారు. ఆ 77 మందికి ఉచితంగా వచ్చిన కళ్లజోళ్లను మంగళవారం పార్టీ గ్రామ కమిటి గౌరవఅధ్యక్షుడు తోట రామ కృష్ణ ఆధ్వర్యంలో నాయకులు లబ్ధి దారులకు అందజేశారు.పార్టీ గ్రామ కమిటి అధ్యక్షుడు బుంగా జయరాజు, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు విస్సా సరస్వతి నాయకులు బోనం పరమేశ్వర రావు, విస్సా అప్పారావు పాల్గొన్నారు.

విద్యార్థులు విద్యపైనే శ్రద్ధ వహించాలి


విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న జడ్జి వరలక్ష్మి

పాలకొల్లు సెంట్రల్: విద్యార్థులు విద్యపైనే శ్రద్ధ వహించాలని మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.వరలక్ష్మి అన్నారు. మంగళవారం బాలల దినోత్సవం పురస్క రించుకుని కోర్టు ఆవరణలో న్యాయశాఖ ఉద్యో గుల చిన్నారులకు ఆటలపోటీలు అలాగే స్థానిక బీవీఆర్ మున్సిపల్ గరల్స్ హైస్కూల్ విద్యార్థులకు చిత్రలేఖ నం, ఎస్సె రైటింగ్ పోటీలు నిర్వహించారు. అనం తరం విజేతలకు బహుమతులు అందజేశారు. అలాగే స్థానిక జీవీఎస్‌వీఆర్ఎం మునిసిపల్ ప్రాథ మిక పాఠశాలలో ఎంఈఓ-2 ఆర్‌ఎస్వీఎస్ శర్మ, హెచ్‌ఎం రాయపూడి భవానీప్రసాద్ ఆధ్వర్యంలో యునైటెడ్ కాపు సర్వీస్ క్లబ్ మాంటిస్సోరి స్కూల్లో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు.

పెనుగొండలో..

పెనుగొండ: భారత మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా పెనుగొండ పంచా యతీలో సర్పంచ్ నక్కా శ్యామలా సోనీ ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం పెనుగొండ, ఆచంట మండలాల్లో పాఠశాలల్లోనూ, చైతన్య టెక్నోలోనూ, భాష్యం పాఠశాలలోనూ బాలల దినోత్సవం నిర్వహించి ఉత్తమ చిన్నారులకు బహు మతీ ప్రధానోత్సవం నిర్వహించారు.

నరసాపురంలో..

నరసాపురం రూరల్: పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ దేశానికి ప్రథమ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి చేసిన సేవలు మరువలేనివని వేములదీవి గొందిమూల పాఠశాల ఉపాధ్యాయిని రాజశ్రీ అన్నారు. నెహ్రూ జయం తిని పురస్కరించుకుని మండలంలోని పలు పాఠశా లల్లోని ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా గొందిమూల ప్రాథమిక పాఠశాల విద్యార్థు లకు పోటీలు పెట్టి గెలుపొందిన వారికి బహుమ తులు అందించారు. అలాగే మొగల్తూరు శ్రీ గౌతమి పాఠశాలలో, నరసాపురం ఆదిత్య పాఠశాలలో బాలల దినోత్సవం నిర్వహించారు. డీఎస్పీ మనో హరాచారి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

పోడూరులో..

పోడూరు: చదువుతోనే నేటి బాలలకు బంగారు భవిష్యత్ ఉంటుందని పండితవిల్లూరు జెడ్పీహైసూ క్లు హెచ్‌ఎం వీరవల్లి సత్యప్రియరామ్ అన్నారు. పండితవిల్లూరు జెడ్పీహైస్కూలులో మంగళవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోటీలు నిర్వహించి, బహుమతులు అందించారు.

పూర్తయిన కైలాస భూమి అభివృద్ధి పనులు

పెనుమంట్ర: మార్టేరులోని ఆచంట రోడ్డులో రూ. 50 లక్షలతో నిర్మించిన కై లాస భూమిని ఈనెల 16 నుంచి ప్రజా వినియోగంలోకి తీసుకువస్తున్నట్లు మార్టేరు శ్మశాన వాటికి అభివృద్ధి కమిటీసభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు మంగళవారం గ్రామంలో కరపత్రాల ద్వారా ప్రచారాలు ప్రారం భించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచడంతో పాటు అభివృద్ధికి సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. అందుకు సహక రించిన మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజుతో పాటు కై లాస భూమి అభివృద్ధి పనులు చేస్తున్న సమయంలో మార్టేరు గ్రామంలో మర ణించిన వారిని అంత్యక్రియలు నిర్వహించేందుకు సహకరించిన నెగ్గిపూడి గ్రామ పంచాయితీ పాలకవర్గ సిబ్బందికి కూడా అభివృద్ధి ప్రత్యేక కృతజ్ఞ తలు తెలిపింది. కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ సభ్యులు వెలగల నారా యణరెడ్డి, కొవ్వూరి బ్రహ్మేశ్వరరెడ్డి, కర్రి జోగిరెడ్డి, సత్తి సుబ్బారెడ్డి, తమనంపూడి ఈశ్వరరెడ్డి, మేడపాటి సూర్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

నరసాపురం: నరసాపురంలో గ్రంథాలయ వారోత్స వాలు మంగళవారం ఘనంగా ప్రారంభమ య్యాయి. కాటన్‌పార్కువ వద్ద కొత్తగా రూ.2 కోట్లుతో గ్రంథాలయ భవనాన్ని నిర్మిస్తున్న ప్రాం తంలో ఉత్సవాలను ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముదునూరి మాట్లాడుతూ నరసా పురంలో ఎంతో కాలంగా అద్దె భవనంలో కొనసా గుతున్న గ్రేడ్-1 గ్రంథాలయానికి రూ.2 కోట్ల వ్యయంతో సొంత భవనం తమ ప్రభుత్వం నిర్మిస్తుందని చెప్పారు. నెహ్రూ జన్మదినం సం దర్భంగా విద్యార్థులకు నెహ్రూ అంశాలపై వివిధ డిబేట్, చిత్రలేఖనం తదితర పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్మంలో ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, స్థానిక వార్డు కౌన్సిలర్ సిర్రా కాంతమ్మ, లైబ్రేరియన్ కేజేఎస్‌ఎల్ కుమారి పాల్గొన్నారు.

పోడూరులో..

పోడూరు: గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని గ్రామసర్పంచ్ జమ్ము బేబీ మహాలక్ష్మి పిలుపు నిచ్చారు. జిన్నూరులోని శ్రీ సీతారామ విజ్ఞాన ప్రభ శాఖా గ్రంథాలయంలో మంగళవారం గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభించారు. తాళాబత్తుల గాంధీ, ప్రసాద్, వారణాశి శ్రీనివాసరావు, ఎన్.శివరామ్ పాల్గొన్నారు.

నేడు జగన్నాథపురంలో గ్రామసభ

పోడూరు: జగన్నాధపురం రైతు భరోసా కేంద్రం వద్ద బుధ వారం ఉదయం 10 గంటలకు గ్రామసభ నిర్వహించ నున్నట్లు స్థానిక తహసీల్దార్ ఆర్‌వీ కృష్ణారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలో రీసర్వే పూర్తి చేసిన భూముల వివరాలు రైతులకు తెలియపర్చేందుకు గ్రామసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు, కౌలురైతులు గ్రామస భకు హాజరుకావాలని తహసీల్దార్ కృష్ణారావు కోరారు.

దిశ యాప్‌పై అవగాహన

పెనుమంట్ర: ప్రతి ఒక్కరూ దిశా యాప్‌ను తన సెల్‌ఫో న్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలని పెనుమంట్ర ఎస్సై షేక్ మదీనాబాషా అన్నారు. మంగళవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన దిశ యాప్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా బ్రాహ్మణచెర్వు , మార్టేరు సెంటర్‌లో మహిళా పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్స్‌తో కలిసి వాహనదారులతో దిశ యాప్‌ను సెల్‌ఫోన్‌లలో డౌన్‌లోడ్ చేయించి వారికి అవగా హన కల్పించారు. ఈ సందర్భంగా మదీనాబాషా మాట్లా డుతూ సుమారు వెయ్యి మందితో ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేయించామని వివరించారు.